పద్యం 73

వినుఁ మీ సంసారం బను
వననిధిలో మునిఁగి కర్మవాంఛలచే వే
దనఁ బొందెడు వానికి వి (1.131)
ష్ణుని గుణవర్ణనము తెప్ప సుమ్ము మునీంద్రా

నిగమములు వేయుఁ జదివిన
సుగమంబులు గావు ముక్తి సుభగత్వంబుల్
సుగమంబు భాగవతమను (1.61)
నిగమంబుఁ బఠింప ముక్తి నివసనము బుధా

విశ్వజన్మస్థితి విలయంబు లెవ్వనివలన నేర్పడు ననువర్తనమున
వ్యావర్తనమునఁ గార్యములం దభిజ్ఞుడై తాన రాజగుచుఁ జిత్తమునఁ జేసి
వేదంబు లజునకు విదితముల్ గావించె నెవ్వఁడు బుధులు మోహింతు రెవ్వనికి
నెండమావులనీళ్ళుఁ గాచాదులు నన్యోన్యబుద్ధి దా నడరు నట్లు
త్రిగుణ సృష్టి యెందు దీపించి సత్యము
భంగిఁ దోఁచు స్వప్రభానిరస్త
కుహకుఁడెవ్వఁ డతనిఁ గోరి చింతించెద
ననఘు సత్యుఁ బరుని ననుదినంబు.

(1.34)

(ఖాళీలో/వెనుక పద్యమును మరల వ్రాయుము/Use space to write padyam again)

భక్తి గలుగ రజస్తమోగుణ ప్రభూతంబులైన కామలోభాదులకు వశంబుగాక చిత్తంబు సత్త్వగుణంబునఁ బ్రసన్నంబగుఁ బ్రసన్న మనస్కుండైన ముక్త సంగుండగు ముక్త సంగుండైన నీశ్వర తత్త్వజ్ఞానంబు సిద్ధించు (1.58)

పదములు

(పద్యమునుండి కొన్ని ముఖ్యమైన/కష్టమైన పదములను వ్రాయుము.
Write in the box important/difficult words from padyam.)

సాధన

సోమ (Mon)

1	2	3	4	5	6	7	8	9	10

మంగళ (Tue)

1	2	3	4	5	6	7	8	9	10

బుధ (Wed)

1	2	3	4	5	6	7	8	9	10

గురు (Thu)

1	2	3	4	5	6	7	8	9	10

శుక్ర (Fri)

1	2	3	4	5	6	7	8	9	10

(సాధన చేసిన ప్రతిసారి గుర్తు పెట్టుము. *Tick every time you practice.)*

ధనము వీథిబడిన దైవవశంబున, నుండుఁ బోవు మూలనున్నైన, నడవి రక్షలేని యబలుండు నిర్ధనుఁ డగుఁ (7.49) నీ పాదాబ్జము బ్రహ్మాద్యాజ్ఞాము... (1.249)

ఎట్లుక గలవాఁడు హరిసేవకుం బ్రయత్నంబు సేయందగుఁ; గాలక్రమంబున సుఖ దుఃఖంబులు ప్రాప్తంబు లయినను హరిసేవ విడువం దగదు; (1.101) పరులెవ్వరు? దా మెవ్వరు?... (7.69)